రాగం: శుభాళి

తాళం: ఆది

ఆకటి వేళల అలపైన వేళలను
తేకువ హరి నామమే దిక్కు మరి లేదు

1. కొరమాలియున్న వేళ కులము చెడిన వేళ
చెరవడి వొరులచే జిక్కినవేళ
వొరపైన హరినామ మొక్కటే గతిగాక
మరచి తప్పినసైన మరిలేదు తెరగు

2. సంకెలబెట్టినవేళ చంపపిలిచినవేళ
అంకిలిగా నప్పులవా రాగినవేళ
వేంకటేశునామమే విడిపించ గతిగాక
మంకుబుద్ధి బొరలిన మరి లేదు తెరగు